Visit us @ http://epaper.suryaa.com



# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం, 14 ఆగష్టు 2024
పేజీలు: 04

## పొలంలోకి దూసుకెళ్లిన కారు

నాగిరెడ్డిపేట్, ఆగస్టు 13, సూర్య మేజర్ న్యూస్



మండల కేంద్ర సమీపంలో మంగళవారం తెల్లవారుజామున కారు, అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లింది,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రమాదానికి గురైన కారు బోధన్ నుండి హైదరాబాద్ కు వెళ్తుండగా మండల సమీపంలో వాగులమూరి బ్రిడ్జి వద్ద ఎక్సెల్ వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తిని తప్పించబోయి కారు బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లి పల్టీ కొట్టింది, ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులకు ఎలాంటి ప్రమాదం జరగపోయినప్పటికీ, ఎక్సెల్ పై ప్రయణిస్తున్న వ్యక్తికి స్వల్ప గాయలు కావడంతో స్థానిక ప్రజలు గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విద్యార్థినిలకు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

బిక్కనూర్, ఆగస్టు 13, సూర్య మెజార్ న్యూస్

పాఠశాల విద్యార్థినీలు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా స్త్రీలకు సంబంధించిన చట్టాలపై ప్రతి విద్యార్థినికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ కో ఆర్డినేటర్ శిరీష చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల ఆవరణలో విద్యార్థినీలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినీల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే షీ టీంకు సమాచారం అందించాలని, విద్యార్థినిలు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న నూతన చట్టాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధురికత సిబ్బంది శారద, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.






## సారు జర దేఖో..

## డ్రైనేజీ గుంతల్లో పడిపోతున్నారు అధికారులార స్పందించండి...

రాజంపేట, ఆగస్టు 13, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో వున్న ఊరడమ్మ ఆలయం పక్కన డ్రైనేజీ గుంత పై కప్పు గతంలో నిర్మించారు. కొందరు కావాలని గుంతను తవ్వి వదిలి వెయ్యడంతో రాత్రి సమయంలో అటుగా వెళ్లే వాహనాదారులు అందులో పడిగాయాల పాలవుతున్నారు. రాత్రి సమయంలో పడిపోతున్నారు. సంబంధితశాఖ అధికారులు స్పందించి అక్కడ ఉన్నగుంతల పై కప్పు నిర్మించాలని కాలనీ వాసులు సూర్య దినపత్రిక కు తెలిపారు. మరి చూడాలి అధికారులు నుండి ఏమాత్రం స్పందన వస్తుందో......

## అవయవ దానానికి ముందుకు వచ్చిన దంపతులు

సదాశివనగర్, ఆగస్టు 13, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన మోసార్ల శ్రీకాంత్, మోసార్ల పావని దంపతులు ప్రపంచ అవయవ దినోత్సవం సందర్భంగా ఆర్గాన్ డొనేషన్ రిజిస్ట్రేషన్ కు ముందుకు వచ్చారు. తామ మరనంతరం శరీరంలోని వివిధ అవయవాలు దానం చేయడం వల్ల కొందరి జీవితాల్లో వెలుగు నింపాలని రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. పుట్టిన ప్రతి వాడు చనిపోవడం తథ్యం అన్ని జన్మలలో మానవ జన్మ ఎంతో అదృష్టం వంత మైంది. మనం బ్రతికున్నప్పుడే కాదు. చనిపోయిన తర్వాత కూడా పది మందికి ఉపయోగపడవచ్చు. అందుకే తాము మరణాంతరం తమ అవయవాలను దానం చేసేందుకు రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. తాము మరణించిన మరొక్క వ్యక్తి రూపంలో తాము జీవిస్తూనే ఉంటామని ఒక జీవి ఆలోచనలో ఈ నిర్ణయానికి ముందుకు వచ్చామని తెలిపారు.



## పార్కులో ఆటవస్తులను వినియోగంలోకి తీసుకురావాలి

### జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్



కామారెడ్డి సూర్య మేజర్ న్యూస్ ఆగస్టు 13

పార్కులో ఆట వస్తువులు వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ మున్సిపల్ కమిషనర్ సుజాతను ఆదేశించారు. కామారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్కును మంగళవారం ఆయన సందర్శించారు. పార్కులో చెడిపోయిన ఆట వస్తువులను పరిశీలించారు. వాటి స్థానంలో కొత్త వస్తువులు ఏర్పాటు చేయాలని సూచించారు. నడకదారిలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పార్కులో క్యాంటీన్ ఏర్పాటు చేయాలని చెప్పారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. పార్కును ఆహ్లాదకరంగా వాతావరణంగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ హిందూ ప్రియ, అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం.

ఎడపల్లి ఆగస్టు 13,సూర్య మేజర్ న్యూస్




హర్ ఘర్ తీరంగా అభియాన్ లో భాగంగా మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని బీజేవైఎం మండల అధ్యక్షుడు తోట వెంకటేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలో విద్యార్థులు భారీ జాతీయ పతకంతో గ్రామంలోని వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ, భారత్ మాతాకీ జై, జై బోలో స్వతంత్ర భారత్ కి జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం బీజేవైఎం మండల అధ్యక్షుడు తోట వెంకటేష్ మాట్లాడుతూ ఎంతోమంది దేశభక్తుల ప్రాణ త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వతంత్రం రావడం జరిగిందిని, అలాంటి మహనీయులను తలుచుకుంటూ ప్రతి భారతీయ పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలని ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ వారం రోజులపాటు స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని, ప్రతి ఇంటిపై దేశభక్తి పెంపొందించేలా జాతీయ జెండాను ఎగురవేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షులు బండారు నర్సింలు, ఐటీ సెల్ సోషల్ మీడియా ప్రేమ్ కుమార్, బీజేవైఎం ఉపాధ్యక్షులు రాకేష్, గంగాధర్, ఎడపల్లి బూత్ అధ్యక్షుడు సుధాకర్, కిరణ్ దేవరాజ్, పవన్, సాయికుమార్, సంపత్, మహేష్, హరీష్ కుమార్, రాజు, గణేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భీమ్‌గల్ బంద్ విజయవంతం...

బాల్కొండ ప్రతినిధి, ఆగస్ట్ 13, సూర్య మేజర్ న్యూస్



బంగ్లాదేశ్ లో హిందువులపై, హిందూ ఆలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా చేపట్టిన భీమ్‌గల్ బంద్ విజయవంతం అయ్యింది. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శాంతి యుతంగా చేపడుతున్న బంద్ కు అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు. ఈ మేరకు బంద్ కు అన్ని వర్గాల వ్యాపారులు, సెల్ పాయింట్ యూనియన్ వారు స్వచ్ఛందంగా సహకరించారు. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు మినహాయించి అందరు బంద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. బాంగ్లాదేశ్ లో కేవలం హిందువులే టార్గెట్ గా జరుగుతున్న దాడులను ఖండించారు. ప్రతి ఒక్కరు హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించాలని కోరారు. హిందువులు ఐక్యంగా ఉండి పోరాటం చేసేందుకు ఇప్పటికైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పోలీసులు బంద్ సందర్భంగా ఎస్సై హరిబాబు ఆధ్వర్యంలో పర్యవేక్షించారు.

## నేడు బైక్ తిరంగా ర్యాలీ..

బాల్కొండ ప్రతినిధి, ఆగస్ట్ 13, సూర్య మేజర్ న్యూస్

భీమ్‌గల్ పట్టణంలో నేడు బైక్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. భారతీయ జనతా యువమోర్చ భీమ్‌గల్ టౌన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నారు. పట్టణ శివారు లోని కృషి పబ్లిక్ స్కూల్ నుండి ర్యాలీ ప్రారంభం అవుతుంది. ర్యాలీ లో పట్టణం లోని యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. యువత లో దేశభక్తి ని నింపేందుకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. బైక్ ర్యాలీ విజయవంతం చేయాలన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం..



బాల్కొండ ప్రతినిధి
ఆగస్ట్ 13, సూర్య మేజర్ న్యూస్

బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు జీవనభృతిని 4016 చెల్లించాలని, లేనిచో బీడీ కార్మికులతో కలిసి అసెంబ్లీ ముట్టడిస్తామని సీపీఐఎంఎల్ మాస్ లైన్ లీడర్ రామకృష్ణ, బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కే. రాజేశ్వర్ హెచ్చరించారు. మంగళవారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భీమ్‌గల్ ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ సంతోష్ కుమార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పీ. రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకుంటే అసెంబ్లీని ముట్టడిస్తామని అన్నారు. బీడీ కార్మికులకు జీవనభృతిని 4016 పెంచి ఇస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీల అమలు విషయంలో 9 నెలలు గడుస్తున్న మాత్రం ఉలుకు పలుకు లేదన్నారు. బీడీ కార్మికులు రేక్కాడితే గాని డొక్కాడని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారని పేర్కొన్నారు. నెలలో పని దినాలు కూడ కనీసం పని లేదన్నారు. బీడీ కార్మికులకు సంబంధించిన ప్రత్యామ్నయ ఉపాధిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవైపు ఉపాధి కరువై సతమతం అవుతుంటే మరోపక్క బీడీ యజమాన్యం అనేక రకాల వెట్టి చేపిస్తూ, అదనపు భీడిలను ఎట్టి పేరట నిలువు దోపిడీ చేస్తోందని అన్నారు. బీడీ రంగంలో ఉన్నది ప్రధానంగా మహిళా కార్మికులని వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అధికారంలోకి రాకముందు బీడీకార్మికులకు ఇచ్చే జీవనభృతిని 2016 నుంచి 4016 కు పెంచి అమలు చేస్తామన్నారు.. కానీ జీవన భృతి పెంపు విషయములో ఏ మాత్రం కదలిక లేదు అన్నారు. సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాడడం వలన జీవన భృతి సాధించుకోవడం జరిగిందని ఇప్పుడు కూడా ఆందోళన చేయకుంటే అమలు కాదన్నారు. కార్మికులు ఐక్యంగా పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకొని ప్రభుత్వం మెడలు వంచి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు సత్తేవ్వ, జిల్లా నాయకులు రాజేశ్వర్, మండల నాయకులు అరవింద్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) డివిజన్ నాయకులు నడ్పినర్సయ్య, దామోదర్, బాబన్న, మండల నాయకులు ఆశిస్, ప్రణీత్, బీడీ కార్మికులు లలిత, పద్మ, లక్ష్మి, రాజు, గంగు, స్వేచ్ఛ, రాజు, నస్రీన్ భేగం, సంజీదా, తస్లిమ్ తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానాన్ని మించిన దానం లేదు.

### సీఐ సంపత్ కుమార్





బిక్కనూర్, ఆగస్టు13, సూర్య మెజార్ న్యూస్

అవయవ దానాన్ని మించిన దానం మరొకటి లేదని సిఐ సంపత్ కుమార్ చెప్పారు. బుధవారం అంతర్జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో సిద్ధి రామేశ్వర ట్రస్ట్, విజ్ఞాన్ హై స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవయవ దాన అవగాహన సమావేశంలో సీఐ మాట్లాడుతూ., నేటి సమాజంలో అవయవదానంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో వివిధ కారణాలతో అవయవాలు చెడిపోయిన అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరూ అవయవ దానం చేసి వారి ప్రాణాలను కాపాడే బాధ్యత తీసుకోవాలని అన్నారు. రక్తదానం మాదిరిగానే అవయవ దానం కూడా ఉద్యమంలా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జీవన్ దాన్ తెలంగాణ సంస్థ ప్రతినిధి మాలోత్ మహిపాల్ మాట్లాడుతూ.. అవయవ దానం చేసే వారు, అవయవాలు అవసరం ఉన్నవారు తమ సంస్థ ద్వారా రిజిస్టర్ చేసుకొని ప్రాణాలు కాపాడుకోవచ్చని సూచించారు. ఇటీవల చిన్న వయసులో సైతం కిడ్నీలు చెడిపోయి అనేకమంది బాధపడుతున్నారని అలాంటి వారి కోసం అవయవదానంతో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఇటీవల బ్రెయిన్ డెడ్ అయి అవయవ దానం చేసిన దోమకొండకు చెందిన సాయబు గారి నిఖిల్, పెద్ద మల్లారెడ్డి వాసి మెట్టు ప్రవీణ్, కామారెడ్డికి చెందిన గరిపల్లి మాధురి లక్ష్మి కుటుంబ సభ్యులను సన్మానించారు. వారు తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారి త్యాగాన్ని గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎల్లయ్య, ఎస్సై సాయికుమార్, దోమకొండ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, విజ్ఞాన్ పాఠశాల కరెస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి, ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ మనోజ్, సిద్ధి రామేశ్వర ట్రస్టు, ఎన్ హెచ్ ఆర్ సి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంతో మంది అమరుల త్యాగ ఫలితం నేటి స్వాతంత్ర భారతం

- ప్రతి ఒక్కరూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వారిని స్మరించుకుని వారి త్యాగాలు తెలుసుకోలి
- బిజేపి జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ జైన్





కామారెడ్డి అర్బన్
సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 13

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నేడు కామారెడ్డి జిల్లా కేంద్రం లోని ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు స్వాతంత్ర సమరయోధులు సుభాష్ చంద్ర బోస్ విగ్రహం వద్ద స్వచ్ఛత కార్యక్రమం చేపట్టి ఆ మహనీయునికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. తర్వాత ఆ విగ్రహానికి రంగు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు విపుల్ జైన్ మాట్లాడుతూ ఎంతో మంది అమరుల త్యాగ ఫలితం నేటి స్వాతంత్ర భారతం అని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వారిని స్మరిం చుకుని వారి త్యాగాలు తెలుసుకోలనీ అలా అయితేనే ప్రజల్లో జాతీయ భావం పెరుగుతుందని అన్నారు. అందుకే నరేంద్ర మోది స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ మహ నీయులను స్మరించుకోవాలని బీజేపీ ఆధ్వ ర్యంలో దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్య క్రమంలో భాగంగా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.

# బదిలీపై వెళ్లిన కార్యదర్శిని సన్మానించిన గ్రామస్తులు.

నాగిరెడ్డిపేట్, ఆగస్టు, 13, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని ధర్మారెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ఇటీవల బదిలీ కావడంతో మంగళ



వారం గ్రామస్తులు గ్రామ నాయకులు పంచాయతీ సిబ్బంది ఘనంగా శాలువతో సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కార్యదర్శి సత్యనారాయణ సేవలు మరువలేనివని గత 10 సంవత్సరాలుగా గ్రామానికి హౌగ్రామ అభివృద్దే ధ్యేయంగా ఎనలేని సేవలు అందించిన కార్యదర్శి కి గ్రామ ప్రజల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమం లో మండల ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షులు మర్కంటి శ్రీనివాస్ డైరెక్టర్ జయరాజ్ తోటి కార్యదర్శులు వనజ, మమత, కృష్ణవేణి, గ్రామస్తులు, దేవయ్య, నారాయణ, చింటూ, బాబు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొ న్నారు.

# కుప్రియాల్ యువకులను ఆదర్శంగా తీసుకోండి

సదాశివనగర్, ఆగస్టు 13, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులను ఆదర్శంగా తీసుకొని యువకులు జీవితాల్లో వెలుగు నింపుకోవాలని సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి వడిగెల రాజేశ్వరరావు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు తమ జీవితాలను క్షణికావేశాలతో పాటు మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఇలాంటి విషయంలో ఒక్కసారి ఆలోచించి తమ కుటుంబ సమస్యలపై దృష్టి పెట్టి చదువులో రాణించాలని ఆయన కోరారు. మంచి చదువు చదివి ఉద్యోగాలు చేస్తూ తమ కుటుంబాలను వెలుగులోకి తేవలసిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. అబ్దుల్ కలాం అన్నట్లుగా యువకులు కలలుకని వాటిని నిజం చేసుకోవాలని చేసిన సూచనను మననం చేసుకోవాలన్నారు. ఒకే గ్రామం నుంచి ముగ్గురు ఇంజనీరింగ్ ఉద్యోగాలు పొందడం మండలానికి ఆదర్శమన్నారు. అన్ని గ్రామాల యువకులు ఈ విషయాన్ని ఛాలెంజ్‌గా తీసుకొని ప్రభుత్వం ఇవ్వనున్న ఉద్యోగాల్లో ఉద్యోగం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా కష్టపడి ఉద్యోగం సాధించిన యువకులను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు, కలాలి సాయు గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు మర్కంటి రాజు, కుమ్మరి రాజలింగం, గంగాధర్ నవీన్ సంతోష్ రాజయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి.

ఎడపల్లి ఆగస్టు 13, సూర్య మేజర్ న్యూస్



ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో వడ్డేపల్లిలోని స్కూల్లో 30 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ., విద్యార్థులు బాగా కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలని అధోరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఎడపల్లి ప్రెసిడెంట్ మనోజ్ కుమార్, సెక్రెటరీ రాకేష్ వర్మ, లయన్ గంగా రెడ్డి ట్రెజరర్, లయన్ పుష్పలత,డిసి లయన్ మెర్సీ, లయన్స్ ప్రతినిధులు ప్రకాష్, కాశీనాథ్, బంజ శంకర్, ప్రధానోపాధ్యాయులు అర్చన, టీచర్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ పార్క్ ని పరిశీలించిన
## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, మున్సిపల్ చైర్ పర్సన్



కామారెడ్డి అర్బన్ సూర్య మేజర్ న్యూస్ ఆగస్టు 13

కామారెడ్డి పరిధిలోని సిరిసిల్ల రోడ్లో గల ఉన్న రాజీవ్ పార్క్ ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ, పార్క్ నిర్మాణం ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు పార్కులో వచ్చే పర్యాటకులకు పట్టణవాసులకు ఆహ్లాదకరంగా మంచి వాతావరణన్ని కలిపియాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, మరియు మున్సిపల్ అధికారులు సిబ్బందిహౌపాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాల ఆకస్మిక తనిఖీ.

రాజంపేట, ఆగస్టు 13, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట కేజీబీవీ పాఠశాలను మంగళవారం మండల ప్రత్యేక అధికారి అపర్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిలబస్, ప్రత్యేక శిక్షణ, తరగతుల నిర్వహణ, ప్రశ్న, జవాబు పత్రాల నమూనాలపై అవగాహన, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ విషయాలపై విద్యార్థులను ఆరాతీశారు. అనంతరం ఏవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశం, ఎంపీఓ రఘురాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.





## నివాసపు పైకప్పు కులి ఒకరికి గాయాలు.

ఎల్లారెడ్డి, ఆగస్ట్ 13, సూర్య మేజర్ న్యూస్





ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నివాసపు పైకప్పు కూలి ఒకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన ఎల్లారెడ్డిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం., ఎల్లారెడ్డి మున్సిపాలిటీలోని ఏడవ వార్డులో నివాసముంటున్న నెల్లి శ్రీను అనే వ్యక్తి ఇంట్లో ఉండగా సోమవారం రాత్రి ఇంటి పైకప్పు కూలి మీద పడడంతో స్థానికులు గమనించి, కూలిన మట్టి కట్టెలను తీసి రక్షించడంతో ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, నాయకులు కలిసి పరామర్శించారు. ఇంటిని పరిశీలించి ప్రభుత్వపరంగా ప్రయోజనాలను త్వరితగతిన అందించే ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, నాయకులు సతీష్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## సరస్వతి మాత, గణపతి విగ్రహాల ప్రతిష్ఠాపన

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 13

మండలంలోని కల్లేడ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం శ్రీ సరస్వతి మాత, గణపతి విగ్రహాలను ప్రతిష్టించారు. విగ్రహ దాతలు పుంజు మనీష్ గౌడ్, బొడిగాం నగేష్ లు హిందూ ధర్మ ఆచరణ ప్రకారం విద్యార్థులతో కలిసి ప్రతి ష్ఠించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు నాగరాజ్, పట్వారీ ప్రకాష్ రావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్ రచన, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ప్రళయ్ తేజ్, సుధాకర్, రమేష్,కృష్ణ, మల్లారెడ్డి, మల్లేష్, రాజు, అర్జిత్, నరేందర్, నర్సయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.



### విజయ దండోరా కు బయలుదేరిన

## ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్య దర్శి కంతి పద్మారావు మాదిగ

ఎల్లారెడ్డి, ఆగస్ట్ 13, సూర్య మేజర్ న్యూస్

ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ మంగళవారం ఢిల్లీ నుండి హైదరాబాద్ కు చేరుకున్న సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కత్తి పద్మారావు మాదిగ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఆయన ఘన స్వాగతం పలికేందుకు హైదరాబాద్ బయలుదేరారు. దండోరాకు కార్యక్రమానికి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు, భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. మంగళవారం ఢిల్లీ నుండి హైదరాబాద్ గడ్డమీద అడుగుపెట్టడానికి విజయుడి ల విజయాన్ని మోసుకొస్తున్న ఎస్సీ వర్గీకరణ విజయ సారథి మంద కృష్ణ మాదిగకు స్వాగతం చెప్ప డానికి బయలుదేరిన ఎమ్మా ర్పీఎస్, ఎం ఎస్ పి, ఎం ఎస్ ఎఫ్, జిల్లా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ఆయనకు స్వాగతం పలికారు. ఎల్లారెడ్డి నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలను తరలించడంలో రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి తరలి వెళ్లినట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పలు వాహనాలలో బయలుదేరి వెళ్లారు వెళ్లిన వారిలో ఎమ్మార్పీఎస్ స్టేట్ సెక్రటరీ నంద్యాల పౌలయ్య, గోలింగల్ గ్రామం నుండి యాదగిరి నుండి ప్రభాకర్, ఎల్లారెడ్డి నుండి నాగరాజు, ఎర్రోళ్ల పోచయ్య, సుధాకర్, లింగారెడ్డిపేట్ చింత ప్రవీణ్, తదితరులు తరలివెళ్లినారు.



## రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ఇంటర్నేషనల్ కంపెనీల ఆసక్తి.

- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క
- అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ అనవసర ఆరోపణలు..
- పట్టు కోసం బిజెపి నాయకుల ప్రయత్నం..
- ఆర్మూర్ లో డిప్యూటీ సీఎం బట్టి,మంత్రి పొన్నం లకు ఘన స్వాగతం.



ఆర్మూర్ ప్రతినిధి
ఆగస్టు 13, సూర్య మేజర్ న్యూస్

రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ఇంటర్నేషనల్ కంపెనీలు ఆసక్తి కనపరుస్తున్నాయని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి, పెద్ద పూర్ గురుకుల పాఠశాల పరిశీలనకు వెళ్తూ మార్గమధ్య పెర్కిట్ శివారులో కొద్దిసేపగారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ., రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. దీనిని జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి నాయకులు అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దడం కోసమే సమయం సరి పోతుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందు కొస్తున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తుందని, వారి అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని చెప్పారు. నిరుపేద బలహీనవర్గాల వారి పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాల లను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్న, మాజీ గ్రంథాలయ చైర్మన్ మార చంద్రమోహన్, నిజాం సాగర్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ యాల్ల సాయి రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్పర్సన్స్ స్వాతి సింగ్ బబ్లు, పండిత్ వినీత పవన్, లింగా గౌడ్, సాయి బాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని

## రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ కు వినతి.



నాగిరెడ్డి పేట్, అగస్టు 13, సూర్య మేజర్ న్యూస్

నాగిరెడ్డిపేట్ మండలం కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ శ్రుతి ఓజా కు వినతి పత్రాన్ని అందజేశారు. మంగళవారం ఆయన హైద్రాబాద్ లో ఇంటర్ బోర్డు కార్యాలయంలో కమిషనర్ శ్రుతి ఓజా ను కలిసి నాగిరెడ్డిపేట జూనియర్ కళాశాల గురించి ఆమెకు వివరించారు. కళాశాలలో 87 మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారని, పాఠాలు బోధించేందుకు కేవలం ఇద్దరు లెక్చరర్లను మాత్రమే డిప్యూటేషన్ పై ఇచ్చారని, కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు లేవని, విద్యార్థులు కూర్చున్నందుకు కనీసం బెంచీలు కూడా లేవని ఆమెకు వివరించారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. కళాశాలలో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని కమిషనర్ హామి ఇచ్చారని ఆయన తెలిపారు.

## హనుమాన్ ఆలయానికి సీసీ కెమెరా వితరణ

బిక్కనూర్, ఆగస్టు 13, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయానికి లక్ష్మీ దేవునిపల్లి గ్రామానికి చెందిన సరోజన సంజీవరెడ్డి తల్లిదండ్రులు స్వర్గీయ పెద్దోళ్ల లక్ష్మి నర్సారెడ్డి దంపతుల జ్ఞాపకార్థం సీసీ కెమెరాను మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి ఆలయ అభివృద్ధి కోసం తనవంతుగా సీసీ కెమెరాను అందజేసిన సంజీవరెడ్డిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భజన మండలి అధ్యక్షుడు కందడి బాల్ రెడ్డి, సామ సాయి రెడ్డి, సామ రాజేశ్వర్ రెడ్డి, ఏలేటి యాదిరెడ్డి, లక్ష్మీదేవి పల్లి రాజిరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

